

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 18 జూన్ 2025 | 14 పేజీలు


# ఆగని వీ.డి.సి. ఆగడాలు

- మండలంలో బెల్ట్ షాపులకు... చికెన్ అమ్మకాలకు వేలం
- అధికారుల చర్యలు శూన్యం




**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పలు గ్రామాల్లో వీడిసి (గ్రామ అభివృద్ధి కమిటీ)ల అధ్వర్యంలో రహస్యంగా సమావేశం నిర్వహించి బెల్టు షాపులకు, చికెన్ అమ్మకాలకు వేలంపాట నిర్వహించారు.రెండు బెల్ట్ షాపుల నిర్వహణకు ఇద్దరు పోటీపడి పోటీలో పాల్గొనగా ఒక బెల్ట్ షాప్‌కు రెండు లక్షలు,మరొక దానికి 1,30,000 పాట పాడి దక్కించుకున్నారు. చికెన్ అమ్మకాలకు ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా ఒకరు 60 వేలకు పాట పాడి దక్కించుకోగా, మరొకరు లక్ష 30 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. గ్రామంలో ఎవరైనా కూల్ డ్రింక్స్ అమ్మాలంటే వీడిసికి రూపాయలు 10000 చెల్లించి అమ్మాల్సిందేనని హుకుం జారీ చేశారు. 2లో

# ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- గడువులోగా మొదటి చీర అందించి,రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి
- సిరిసిల్ల నేతన్నలకు బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం
- 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసాము
- సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించిన విప్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని (మిగతా 2లో)



# ఏసీబీకి చిక్కిన పంచాయితీరాజ్ ఉద్యోగులు

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఏఈఈ, సీనియర్ అసిస్టెంట్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పంచాయితీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న ఏఈఈ, సీనియర్ అసిస్టెంట్లు అద్దె కారు బిల్లు చెల్లించే విషయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రైవేటు క్యాబ్ యజమానికి ఆరు నెలల అద్దె చెల్లించే విషయంలో మంగళవారం రూ. 8 వేలు లంచం తీసుకుంటున్న పంచాయితీరాజ్ క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ శరత్, సీనియర్ అసి స్టెంట్ వేణుగోపాల్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ దాడుల్లో పట్టుబడిన ఇద్దరిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.



# ఆశావహుల్లో 'రిజర్వేషన్ల' టెన్షన్

**సూర్య కోనరావుపేట**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ నేపథ్యంలో కోనరావుపేట మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో ఎన్నికల సందడి ఎంపీటీసీ, జెడ్పీటీసీలఆశావహులు ప్రజలతో పలకరింపులతో ముందుకు వెళ్తున్నారు. త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ప్రచారం ఉపందుకుంది. దీంతో ఆశావహులు ఇప్పటి నుండే ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు మండలంలో చర్చ జరుగు తోంది.మండలంలో 28 గ్రామ పంచాయతీ లకు గాను జెడ్పీటీసీ ఒకస్థానం, 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. పాతరిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేదా కొత్త రిజర్వేషన్ చేస్తారా అని సంసిద్ధంపై ఆశావహుల్లోటెన్షన్ మొదలైంది. మండలంలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలలోని సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్ పై అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ ఖరారు కావాల్సిందే తడువు.త్వరలోనే ఎన్నికలు ఉండవచ్చునన్న ప్రచారం జరుగుతోంది. మరో పక్క రిజర్వేషన్ కలిసి వస్తే పోటీ చేయాలనుకు ంటున్న ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు సమీపిస్తూ ఉండడంతో మండలంలోని నాయకులు మల్ల గుల్లాలు (మిగతా 2లో)






# తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రం

- సూర్య కథనానికి స్పందన

**సూర్య కోనరావుపేట**

"సిబ్బంది లేక అంగన్వాడీ కేంద్రానికి తాళం" అనే శీర్షికన సూర్య పత్రికలో వార్తా కథనం ప్రచురించగా (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్



# ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ మరమగ్గాల యూనిట్లలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారు, వారానికి ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవు తున్నాయా అని ఆరా తీశారు. చీరల ఉత్పత్తితో ప్రతివారం 4 నుండి నుంచి 5 వేల వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు,చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు .కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు.ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తు న్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం 4వేల నుంచి 5 వేల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడు పై హత్యాయత్నం చేసిన గూండాలను వెంటనే అరెస్టు చేయాలి

## - ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్

**సూర్య కరీంనగర్**

ఏబీవీపీ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పైన దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేశ్ మాట్లాడుతూ నిత్యం విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై రాజ్యాంగ వ్యతిరేక గూండాలు దాడి చేయడం బాధాకరం అన్నారు .కొన్ని దుష్ట శక్తులకు మొదటి నుండి రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన నమ్మకం లేదన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చర్యలను



ప్రశ్నించినందుకు ఆయన పైన పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేయడం దారుణం అన్నారు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పినందుకు ఆదిత్య పై హత్యాయత్నం చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఆదిత్య రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా పనిచేయడమే పాపమా? అని ప్రశ్నించారు. ఎబివిపి కార్యకర్తలు ఎప్పుడూ కూడా తుపాకులకు, తాటాకు చప్పట్లకు భయపడరు.ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తుల వల్ల ఈ రాష్ట్రంలో 42 మంది కార్యకర్తలు బలి అయినప్పటికీ ఎక్కడ ధైర్యం వదలకుండా విద్యార్థి లోకం కోసం ఇంకా ఎక్కువ పని చేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. అలాగే వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని కమిషనర్ ని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాం అన్నారు. ఘటన జరిగి వారం రోజులు అవుతున్నప్పటికి నిందితులు దొరకకపోవడం సిగ్గుచేటు.మంత్రి ఇలాకాలో ఇలా జరిగిన కూడా స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్య గా భావిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నాడి శ్రీవర్ధన్,గోస్కుల విఙ్ణేష్ జోనల్ ఇంచార్జి లు యోగేష్,విష్ణు వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమని రైతుభరోసా ఇస్తానంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

## - యాసంగి డబ్బులు కూడా రైతుల ఖాతాలో జమచేయాలి

## - సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



స్థానిక ఎన్నికల కోసమని రైతుభరోసా ఇస్తుందని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని, వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని, వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమే అన్నారు. రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, యజమానులకు హెచ్చరిక

**సూర్య కరీంనగర్**




క్రితంలో చెప్పినట్లుగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినవారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన విధముగానే, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్య తీసుకోవడం జరిగిందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం గతంలో అక్రమంగా, దొంగతనముగా వాగు నుండి ఇసుకను తరలిస్తూ పట్టుబడ్డ చామనపెల్లి నరేష్ కుమార్ అనునతడిని తహసీల్దార్ ముందు, ఒకవేళ మరొకసారి చట్ట వ్యతిరేక చర్య చేపట్టితే ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూచికత్తుపై బైండ్ ఓవర్ చేయగా, మరల మంగళవారం రోజున దొంగతనంగా ఇసుక తరలిస్తూ అట్టి వ్యక్తి పట్టుబడ్డగ, అతనిపై చర్య తీసుకొనుటకు తహసీల్దార్ ముందు అట్టి వ్యక్తిని హాజరు పరచడం జరిగింది. ఇదే సమయంలో ఇసుక ట్రాక్టర్ నడుపుతూ దొరికిన డ్రైవర్ గాండ్ల సంపత్ కుమార్ అనునతడిని కూడా తహసీల్దార్ ముందు లక్ష రూపాయలు లేదా 6 నెలల జైలు శిక్ష కు పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆగని వీడీసి ఆగడాలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇలా ఇబ్రహీంపట్నం మండలంలో విడీసీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీడీసీలు వేలంపాట నిర్వహించాలంటే ముందుగా రహస్యంగా వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు సమాచారం... గ్రామాల్లో బెల్ట్ షాపులు చికెన్ అమ్మకాలకు కూల్ డ్రింక్ అమ్మకాలకు వేలంపాటలు నిర్వహించిన పోలీసులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు సమాచారం... గ్రామాల్లో విడీసీలు వేలంపాట వేయడంతో మద్యం, చికెన్ ,కూల్ డ్రింక్స్ అధిక ధరలకు అమ్మడం వల్ల ప్రజలపై అధిక భారం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీసులు చొరవ చూపి గ్రామాల్లో విడీసీలు వేలం పాటలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు...

# ఆశావహుల్లో 'రిజర్వేషన్ల' టెన్షన్

(మొదటి పేజి తరువాయి)

పడుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఉన్న పార్టీలోని కొనసాగాలా లేదా వేరే పార్టీలోకి జంప్ చేయాలా అని సంధిగ్ధంలో కొంతమంది ఉన్నట్లు సమాచారం. మరోపక్క కొందరు పార్టీలతో పని లేకుండా ప్రజలను పలకరిస్తూ తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చేటట్లు ప్రజలతో పలకరింపులు చేసుకుంటున్నారని, మరో పక్క దాదాపు పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై జోష్ పెరిగినట్లు తెలుస్తోంది. గతంలో మండలంలో అలాగే ఎక్కువ శాతం ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే గెలుపొందారు. ఈసారి స్థానిక స్థానాలను ఎవరు కైవసం చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

# తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రం

(మొదటి పేజి తరువాయి)

ఐసిడిఎస్ అధికారులు స్పందించారు. మంగళ వారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాన్ని ఓపెన్ చేసి రాజన్న గొల్లపల్లి అంగన్వాడి టీచర్ కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే గ్రామపంచాయతీ తీర్మానం మేరకు ఆయా ను కూడా నియమిస్తామన్నారు.గత ఆరు నెలలుగా అంగన్వాడీ సెంటర్ మూసి ఉంచడంతో, చిన్నారులు ,గర్భిణి, బాలింతలకు పోషకాహారం అందలేదు. అంగన్వాడీ కేంద్రం సేవలకు దూరమవడంతో అంగన్వాడీ కేంద్రం ఓపెన్ చేయాలని గ్రామస్తులు కోరగా అధికారులు అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచారు. ఇంచార్జి కాకుండా అంగన్వాడి టీచర్ ను, ఆయా ను వెంటనే నియమించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డబల్ బెడ్ రూమలు నిర్మించినటువంటి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూములను మంగళవారం సిపిఐ నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకంతో నిర్మించినటువంటి రూములు మెట్లు కూలి పోవడం జరిగిందని సొమ్ము కోసం ఆశ పడ్డ కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్ వాడడం సరైన మోతదులో సిమెంట్ కలపకపోవడం వలన ఎక్కడిక్కడ కూలిపోవడంతొ లక్షల్లో నష్టం వాటిల్లిందని ఇంతటి ప్రజాధనం వృధా చేసినటువంటి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఇల్లు ఇలానే నిర్మించుకున్నాడా.. పట్టుమని 6 ఏండ్లు కాలేదు అప్పుడే ఇలా జరిగితే ఎలా అని మండి పడ్డారు. పేదల కోసం నిర్మాణం చేపట్టి వారికీ స్వంత ఇంటి కలలు నెరవేరుతాయానీ ఆశపడ్డారు వారి ఆశల పై నీళ్లు చల్లారు అని అన్నారు. ఇప్పటికి అయినా సంబంధించిన కాంట్రాక్ట్ ర్ పైన చర్య తీసుకొని ప్రభుత్వం ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేసారు. చేయా లేని పక్షంలో రాబోయే కాలంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు .మండలంలో మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్ళు ను త్వరలోనే వాటిని పరిశీలిస్తామన్నారు. అర్హులైన వారిని గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం జిల్లా నాయకులు కాంతాల అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శిలు కూన మల్లయ్య పిప్పల్ల కనకయ్య నాయకులు ఆంజనేయులు నాత కొమరయ్య నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన ప్రజలు

**- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత రావు సిరిసిల్లలో పర్యటించారు. ఈ సందర్భంగా మొదటగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి నేతన్న చౌరస్తా వరకు స%శీ%విధాన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతన్న చౌరస్తా వద్ద పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలకు నిరసనగా ఖాళీ




సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతా రావు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం నిరుపేదలకు అందాల్సిన చట్టాలను అందకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితం చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తామని అమిత్ షా మాట్లాడి బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించారని అన్నారు. మరోవైపు అధికాంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో 11 సార్లు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అమాంతం పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఒక్క రూపాయి రెండు రూపాయలు తగ్గిస్తూ ఓట్లు వేయించు కుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, రోజా, సరిత, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ స్వరూప, పద్మ, రుక్మిణి, లహరి, హారిక, వనిత, రాజ్యలక్ష్మి, జ్యోతి, అన్ని మండలాల అధ్యక్షరాలు, గ్రామశాఖ అధ్యక్షురాలు, వార్డ్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల డిపో నుండి పుణ్యక్షేత్రాలకు స్పెషల్ టూర్ ప్యాకేజీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్ర తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు సిరిసిల్ల డిపో నుండి ఈనెల 27వ తేదీన ఆషాడ మాస సందర్భంగా డీలక్స్ బస్సులో ప్రముఖ దేవాలయాల దర్శనం కోసం ప్రత్యేక టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎ. ప్రకాశరావు తెలిపారు. ఈ ప్యాకేజీలో సిరిసిల్ల నుండి మానసా దేవి దేవాలయం, కొమురవెల్లి, కొండపోచమ్మ, యాదాద్రి, స్వర్ణగిరి దేవస్థానాల దైవదర్శనం ఉంటుందన్నారు. ప్రత్యేక బస్సు సిరిసిల్ల నుండి శుక్రవారం సాయంత్రం బయలుదేరి స్వర్ణ గిరి చేరుకుంటుందని, తిరిగి మరుసటి రోజు యాదాద్రి, కొమురవెల్లి, కొండపోచమ్మ, మానసా దేవి ఆలయం లను దర్శించుకుని సిరిసిల్లకు శనివారం సాయంత్రం చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు. ఈ ప్రయాణం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి 670 రూపాయలు టికెట్ ధర ఉంటుందన్నారు. భక్తులు 35 మంది బృందంగా వస్తే వారికి బస్సు కేటాయిస్తామన్నారు. ప్రయాణికులు ముందుగా సీటు రిజర్వ్ చేసుకోవడానికి 9063403971,7382850616 ,6304171291,9959225929 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

## మండల స్థాయిలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక

**సూర్య బోయినపల్లి..**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో చేరుటకై 2025-2026 విద్యా సంవత్సరం నకు గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక నిమిత్తం ఈ నెల 19వ తేదిన బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీ ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇట్టి ఎంపిక పరీక్షలు పి. డి (పి. ఈ.టి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని అన్ లైన్ లో నమోదు చేసుకున్న విద్యార్థులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటి పరీక్షలకు సన్నద్ధం చేసి పంపుటకు కోరినారు. మండలం లోని అన్ని ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి పోటీ పరీక్షలకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీ పాఠశాలలో చదువుతున్న ఆశక్తి గల పిల్లలను సిద్ధం చేసి పంపించాలని కోరారు. ఇట్టి పరీక్షలలో పాల్గొనే వారు తేదీ 01.09.2016 నుండి 31.08.2017 ( 8 నుండి 9 సం.లు)మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని జిల్లా స్థాయికి పంపిస్తామని తెలిపారు.

## సిపిఐ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తాం

**- జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిపిఐ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ తెలిపారు. సిరిసిల్ల కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ మాట్లాడుతూ తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరు లైన కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, అనబేరి ప్రభాకర్ రావు, గుమ్మి పుల్లయ్య లాంటి అమరుల స్ఫూర్తితో జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యుల సహకారంతో సిపిఐ పార్టీకి గతంలో మాదిరిగా పునర్ వైభవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని రాబోయే సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ బలంగా ఉన్నచోట పోటీ చేస్తామని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ కార్మిక వర్గ ప్రయోజనాల కొరకు నిరంతరం పనిచేస్తా మని మంద సుదర్శన్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో మిత్ర సంబంధాలు కొనసాగిస్తూనే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని ఒక్క మన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన లక్ష ఎకరాల పైచిలుకు పోడు భూములు ఉన్నాయని వాటిని అర్హులైన రైతు కూలీలకు పంచేలా భవిష్యత్తులో పోరాటం చేస్తామని జిల్లా లోని అర్హులైన నిరుపేదల ఒదరికీ కూడా ప్రభుత్వమే నివేశ స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు 8 లక్షల రూపాయల ఇవ్వాలని, గత ప్రభుత్వము మానేరు నదిపై 100 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి తొమ్మిది చెక్ డ్యాములు నిర్మించగా అందులో ఏడు చెక్ డ్యాము లు ఇప్పటికే కూలిపోయాయని ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తిరిగి వెంటనే నిర్మించాలని అదే క్రమంలో గతంలో నాణ్యత లేకుండా చెక్ డ్యాములు నిర్మించిన కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, పంతం రవి, కడారి రాములు, మీసం రక్షణం, కె.వి అనసూర్య, మంద అనిల్, తిరుపతి రెడ్డి, అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయ మైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవంను ఉదయం 11.55 లకు ఆలయ అర్చకస్వాములు, ప్రధాన అర్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ ( స్థాన చారి ఇంచార్జ్), ప్రధాన అర్చకుడు సురేష్, గణేష్ శర్మ ,శివశర్మ, మరిగంటి గిరి,లు వైభవం గా నిర్వహించారు. లోకకళ్యాణార్థం అధ్యయనోత్సవాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి -సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. రాత్రి 8.30 నుండి ఏకాంత సేవతో ఉత్సవ సమాప్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్యాదాతలుగా రాచకొండ భాను, క్రాంతి దంపతులు వ్యవరించారు. ఆలయ ఈఓ రాధభాయ్ ,పర్యవేక్షకులు వుడెపు రాజు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**- పిహెచ్సి వైద్యాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం క్షయ వ్యాధిపై వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిధిలోని 10 సబ్ సెంటర్స్ నుండి 20 మంది టీబీ ఛాంపియన్స్ కి శిక్షణ ఇచ్చారు. వైద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించటం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. టీవీ వ్యాధి సోకిన వ్యక్తులు చాంపియన్స్ కి టీబీ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ట్రీట్మెంట్ గురించి క్లుప్తంగా వివరించా రు. సబ్ సెంటర్ల పరిధిలో గ్రామసభలు మహిళా సంఘాల మీటింగ్లు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలకు టీవీ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్ జిల్లా లీడ్ ఆఫీసర్ శ్రీనివాస్ రిసోర్స్ ఆఫీసర్ వాసవాచారి ఎస్ టి ఎస్ మైపాల్ సిహెచ్సి సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ

**సూర్య తంగళ్ళపల్లి**



జిల్లెళ్ల గ్రామానికి చెందినా బంట్రోజు లక్ష్మీపతి అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 kg ల బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీని వాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి, తిరుపతి, మనోజ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టిలో సహనానికి ప్రతిరూపమైన స్త్రీ శ్రీమహారతగా వెలుగొందుతుంది

**- బ్రహ్మశ్రీ ఫనతుల మేఘరాజ్ శర్మ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈ సృష్టిలో సహనానికి త్యాగానికి ప్రతి రూపమైన స్త్రీ నీ ప్రతి ఒక్కరూ గౌరవించాలని, సృష్టికి ప్రతిరూప మైన స్త్రీ శ్రీ మహారా తగా వెలుగొందుతుం దని బ్రహ్మశ్రీ ఫనతు ల మేఘరాజ్ శర్మ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా ఆధ్యాత్మిక ప్రవచనాలు కళ్యాణ లక్ష్మి గార్డెన్లో ఘనంగా జరుగు తుండగా మంగళవారం అశేషమైన భక్తుల సమక్షంలో శ్రీమద్భావత సప్తహ ప్రవచ నాలు జరిగాయి. ఉదయం సాయంత్రం వందలాది మంది భక్తులు ఈ ప్రవచనాలకు తరలివస్తున్నారు. భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మూడవ రోజు దిగ్విజవం తమైంది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ ఫనతుల మేఘరాజ్ శర్మ మాట్లాడుతూ సహనానికి ప్రతిరూపమైన స్త్రీలు భర్తలను కించిన్త్ నొప్పించకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబాన్ని చక్కదిద్దడంలో తనదైన పాత్ర పోషిస్తు ఒదని అలాంటి స్త్రీలు శ్రీమహారథిగా వెలుగొందుతారని అన్నారు. మహి ళలు ఇండ్లలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే ఆ కుటుంబం సుఖ సంతో షాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతుందని అన్నారు. ఇట్టి ప్రవచనాలకు హాజరైన వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 18 జూన్ 2025




ప్రజలకు అందుబాటులోకి ఉంటూ

# సమర్థవంతమైన సేవలు అందించాలి

**- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య, రాయికల్**

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంత మైన సేవలు అందించాలనీ,గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.రాయికల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయం లో అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యా దుల పట్ల తక్షణమే స్పందించాలని సంబంధిత పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎల్ల పుడు అందుబాటులో ఉండాలని,బ్లూ కోల్ట్,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.



విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శిం చాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాల న్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలనీ,ప్రజలతో సత్సంబంధా లను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, యువ తకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై చైతన్యాన్ని తీసుకురా వాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పి స్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగాగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచిం చారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని,సిబ్బంది,అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహిం చడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటా యని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాల జీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచిం చారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని,ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. వీరి వెంట ఎస్.ఐ. సుదీర్ రావు, ఏఎస్సై దేవేందర్, సిబ్బంది ఉన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు...

**- కరెంట్ షాక్‌తో మంచానపడ్డ కొడుకు - చికిత్సకు లక్షల్లో ఖర్చు**

**- దాతలు ముందుకు రావాలని వేడుకోలు**

**సూర్య, మెట్‌పల్లి**

అసలే దీనస్థితి నిరుపేద కుటుంబం రిక్కాడితే గాని డొక్కాడని స్థితి చాలీచాలని వేతనమైన తనకు తెలిసిన పనిలో ఉద్యోగం చేస్తూ తల్లిదం డ్రులకు ఆసరాగా నిలవాలని.పొట్టకూటి కోసం పని కష్టమైన విద్యుత్ శాఖలో సహాయకుడిగా తాత్కాలిక ఉద్యోగిగా చేరి చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నా సమయంలో విధి ఆడిన నాటకంలో లేచి నడవలేని స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఆ యువ కుడు. వివరాల్లోకి వెళితే మెట్‌పల్లి పట్టణం మార్కండేయ వీధికి చెందిన సాంబారి చంద్ర శేఖర్- భూలక్ష్మిల మొదటి కుమారుడు సాంబారి హరీష్ ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో విధ్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సహయక తాత్కాలిక ఉద్యోగిగా విదులు నిర్వహిస్తున్నడు. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీన మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడగా అప్పటికే విద్యుత్ షాక్‌కు గురైన వేములకుర్తి లైన్ మెన్ కోలిపాక



రాజు సెలవులో ఉండగా మరమత్తులు చేసేం దుకు లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాంక్లిన్, తాత్కాలిక ఉద్యో గులు హరీష్, శ్రీకాంత్ ముగ్గురు అక్కడికి వెళ్లగా విద్యుత్ స్థంభం పైన సమస్య ఉందని హరీష్ ను పైకి ఎక్కి పరిష్కరించాలని లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాంక్లి న్ తెలపడంతో స్థంభం పైకెక్కిన హరీష్ కాసే పటికి షాక్ గురై స్థంబంపై నుండి కింద పడీ తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసు కున్న మాజీ సర్పంచ్ సంఘం సాగర్‌తో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నతాధికారులుకు సమా చారం అందించగా ఇబ్రహింపట్నం ఏఈ సతీష్ లైన్ మరమ్మతుల పరిశీలనకు రాగా విషయాన్ని తెలపడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకు న్నారు. గాయపడిన హరీష్‌ను మెట్‌పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేట్ అసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. అయితే ప్రసుతం హరీష్ ఆరోగ్యం నిలకడగా ఉండగా వెన్నుపూసకు బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స అందించా లని డబ్బులు లక్షలలో ఖర్చు అవుతుందని వైద్యు లు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హరీష్‌కు భార్య కూతురు ఉండగా హరీష్ తల్లి తండ్రులు రోజువారి కూలీలు కావడంతో కుం టుబ పరిస్థితి దయనీయంగా మారింది దాతలు ముందుకువచ్చి హరీష్ చికిత్స కొరకు ఆర్థిక సహాయం అందించాలని కుంటుబ సభ్యులు, సన్నిహితులు కోరుతున్నారు. దాతలు సహాయం అందిచాలనుకునే వారు (8500856881) నంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహా యం అందించాలని వేడుకుంటున్నారు.

## మధ్యాహ్నం భోజన నిర్వహకులకు వైద్య పరీక్షలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బుగ్గారం మండలంలోని వివిధ పాఠ శాలల్లో మధ్యా హ్న భోజన నిర్వాహకులకు మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహిం చారు. వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్ బీ ఎస్ కె వైద్యులు వెంకటేష్, మహేశ్వరిలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వారి రక్త నమూనాలు సేకరించి హెచ్ బి, షుగర్, ఆర్‌బిఎస్, హెచ్ఐవి, వైరల్ ఫీవర్ వంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, సి ఆర్ పి పురుషోత్తం, సిసిఓ హరిత, ఏఎన్ఎం రాజేశ్వరి, ఫార్మసిస్ట్ శ్రుతి, సైఫుద్దీన్ పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాటపై అవగాహన ర్యాలీ

**సూర్య పెగడపల్లి**




అమ్మ మాట అంగన్వాడి బాటపై మండలంలోని బతికపల్లి, రాజారాం పల్లి గ్రామాల్లో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా అంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్లు సుభద్ర మహేశ్వరి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ప్రభుత్వం గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న పౌష్టి క ఆహార విలువలు, కిషోర్ బాలలకు విద్యాబోధనలపై ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మ్యాన రమాదేవి, బోయినపల్లి సౌజన్య, ఎలగొండ శైలజ కోడిపెల్లి జమున, ఎం మణెమ్మ, బింగి గౌతమి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్‌లో శిక్షణ పొందుటకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్‌లో 2025-26 సంవ త్సరంలో 3 సంవత్సరాలు శిక్షణ పొందుటకు గాను షెడ్యూల్డ్ కులాల లా పట్టభద్రులను ఎంపిక చేయుటకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అర్హత గల లా పట్టభద్రుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు ఈ నెల 10 నుండి జులై 31 వరకు ఆన్ లైన్‌లో సమర్పిం చాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ఆగష్టు 10న ఉంటుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ.3000 స్టైఫండ్, పుస్త కాలు, ఫర్నిచర్ కొరకు రూ.50,000 మంజూరు చేస్తామన్నారు. ఇతర వివరాలకు ఉమ్మడి కరీంనగర్‌లోని ఆయా జిల్లాల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## జిల్లా జడ్జిని కలిసి కోర్టు సమస్యలు పరిష్కరించాలని విన్నతి

**- కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు**

**సూర్య, కోరుట్ల రూరల్**

జగిత్యాల జిల్లా జడ్జి సి. రత్న పద్మావతిని కలసిన కోరుట్ల బార్ అసోసి యేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ జగిత్యాల జిల్లా జడ్జి సి.రత్న పద్మావతిని కోరుట్ల బార్‌అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ జిల్లా జడ్జిని కోరుట్ల పెద్దగుండు వద్ద నూతనంగా నిర్మిస్తున్న కోరుట్ల కోర్టు శాశ్వత భవన నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించాలని ఆహ్వా నించగా, జిల్లా జడ్జి త్వరలోనే కోర్ట్ భవన నిర్మాణ పనుల పరిశీలనకు వస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కోరుట్ల కోర్టు స్టాఫ్ కొరత, కోర్టు హాల్లో న్యాయవాదులకు కావలసిన సౌకర్యాలు ఇతర సమస్య ల గురించి రిప్రెసెంటేషన్ ఇవ్వగా జిల్లా జడ్జి వాటికి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధా న కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదాశివరాజులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...

## - మాట తప్పను.. మడవ తిప్పను...

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. మంగళ వారము కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం, ఆఫీస్ రూమ్ ను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం





పలికారు. అనంతరం ఆలయంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోపాటు పలువురిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గ్రామ స్తులంతా ఏకమై శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. తాను ముద్దసాను దామోదర్ రెడ్డి శిష్యుడనని, మాట తప్పని మడవ తిప్పనని, ఎట్టి పరిస్థితిలో అవినీతికి తావివ్వబోనని రామచంద్ర సాక్షిగా పేర్కొన్నారు. మిర్జం పెట్ గ్రామ రైతుల కు సుమారు కోటి రూపాయల బోనస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. నియోజక వర్గంలోని 126 గ్రామాల్లో అత్యధికంగా బోనస్ పొందిన మొదటగా ఈ గ్రామమే నిలవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు మంగళ తిరుపతిరెడ్డి,లంక సదయ్య, పచ్చిక సదాశివరెడ్డి, సాంబశివరెడ్డి, పుప్పాల విక్రమసింహారావు, జలంధర్ రెడ్డి, మాజీ సర్పం చ్ సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపిటీసీలు పోశాల సదానందం గౌడ్, మొగిలి సదానందం, సబ్బని రాజమల్లు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం

## - జయంతి కార్యక్రమంలో పలువురు వక్తలు

**సూర్య మంథని**

కవిగా, ఉపాధ్యాయునిగా రావికంటి రామయ్య గుప్త సమాజానికి అందించిన సేవలు ఆదర్శ ప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం మంథని లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అక్షరా యుధాలు సంధించారని, అవినీతి అక్రమాలను



నిర్భీతితో ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కొండేల మారుతి, రాజమౌళిగౌడ్, బోగోజు శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, రామడుగు మారుతి, నాగమల్ల కృష్ణ తదితరులు మాట్లాడారు. రామయ్య గుప్త వ్యక్తిత్వాన్ని, కవిత్వాన్ని వర్ణిస్తూ పుల్లూరు నాగేశ్వర్ రచించిన పద్యాలను రావికంటి మనోహర్ ఆలపించారు. అనంతరం రామయ్య గుప్త తనయుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టునాగన్న తదితరులు ఘనంగాసన్మానించారు. విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం మంథని అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి వంశీ, రమేశ్, ఉపాధ్యక్షుడు కొమురవెల్లి సమ్మయ్య, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సుదర్శన్, రావికంటి శ్రీనివాస్, గుండా శైలజ నివాళులు అర్పించి పూలమాలలు సమర్పించారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టేందుకు ఒక్కో మహిళా సభ్యురాలిపై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం. ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇక రామగిరి విద్యుత్ సేవలు రత్నాపూర్ సబ్ స్టేషన్‌లో

**- హెడ్ క్వార్టర్‌గా రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ మండల హెడ్ క్వార్టర్‌గా చేస్తూ ఎన్ పిడిసిఎల్ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రత్నాపూర్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం సహకారంతో రూ.4.50 కోట్లతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. కాగా బేగంపేట లో సబ్ స్టేషన్ ఉండగా ఉండేది. దీనిని ఇక్కడి నుండే విద్యుత్ ఆపరేషన్ పనులు జరుగుతుండేవి. ఈ క్రమంలో రత్నాపూర్ లో నూతన



సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. దీంతో వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్ లో ఏఈ తో పాటు ఆపరేషన్స్ అన్ని పనులు ఇక్కడి నుంచే జరగాలని ఎస్ఈ మాధవ రావు, మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్ లు తెలిపారు. వినియోగదారులందరూ తమ సేవలు స్థానికంగా వినియోగించుకోవాలని ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# దశాబ్దాల కృషికి 'పద్మశ్రీ' గౌరవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సంస్కర్త,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు,నిరంతర పోరాటానికి ప్రతీకఅని,సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం,దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని, పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి, త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పెర్క శ్యామ్ పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగ కు మాత్రమే కాదని,దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.




# స్నేహితుడి స్మారకార్థం యువకుల రక్తదానం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మరణించిన తమ స్నేహితుడి స్మారకార్థం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు ఆ యువకులు. వివరాలలోకి వెళితే రాఘవాపురం గ్రామానికి చెందిన కనకుల సుజిత్ కొద్ది రోజుల క్రితం మరణించగా సుజిత్ స్మారకార్థం అతని స్నేహి తులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం సుజిత్ జన్మదిన కావడంతో స్నేహితుడి పేరున చేసే సేవా కార్యక్రమాలు కొందరి జీవితాల్లో ఐన వెలుగులు నింపాలని భావించి ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేరి రాజగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిలో తాడిశెట్టి శ్రీకాంత్, కొండ రేవంత్, కోట సాయితేజ, కొమ్ము శ్రవణ్ కుమార్, కుర్మ శివశంకర్, ఐల రవి, సట్లపెల్లి శివ, రాజిరెడ్డి, తరుణ్, చిదురల ప్రశాంత్, కొమ్ము తిరుపతి తదితరులు ఉన్నారు. అనంతరం స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో భోజన కార్యక్రమ చేపట్టారు. రక్తదానం చేసిన యువకులను బి2 ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి నరేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా బాలే

**- శివప్రసాద్ సన్మానించిన బిజెపి నాయకులు ఉప్పుల కుమార్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐ జే యు)పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య రిపోర్టర్ గంగారం వాస్తవ్యులు బాలే శివప్రసాద్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టియుడబ్ల్యు జే.ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలే శివప్రసాద్‌ను మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్ఎంపీ వైద్యులు ఉప్పుల కుమార్ శాలువాతో సత్కరించి, మెమెంటోగా పెన్ను అందజేసి అభినందించారు. ఆయన వెంట తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జి సుగుణ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రానున్న రోజుల్లో మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చెయ్యాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలంబా ఆదేశాల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా శాఖ సమీక్ష సమావేశానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మహిళా కాంగ్రెస్ పనితీరును అడిగి తెలుసుకొని, నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా సుగుణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం తో పాటుగా, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుమలత, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభరాణి, గోపి మాధవి, అల్లాల సరిత,సరళ, పిప్పరి అనిత, మమత, సిరికొండ పద్మ, అచ్చ లావణ్య,చిట్ల లత సులోచన, మ్యాదరి లక్ష్మి, కొండ్రా విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు రెండున్నర సంవత్సరాల వయసు దాటితే అంగన్వాడీకీ పంపాలి

**- ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత రాణి**

**సూర్య జగిత్యాల అర్బన్**



రెండున్నర ఏళ్ల నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్వాడీ స్కూల్‌కు పంపించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కే.కవితా రాణి అన్నారు. అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి సూపర్ వైజర్ కవితారాణి వివరించారు. ఈ సందర్భంగా కవితరాణి మాట్లాడుతూ అంగన్వాడీలో అందించే ఆటపాటలతో కూడిన విద్యా ప్రాముఖ్యత, వారి పోషకస్థితిని అంచనా వేయడం, రోజు వారిగా టైమ్ పూకారం, విద్య బాధన చేయడం జరుగుతుందన్నారు.మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అబివృద్ధి, బ్లాక్స్ ఫజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య బోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా అంగన్వాడీలో చేరిన పిల్లలకి సామూహిక అక్షరాభ్యం చేయించడం జరిగిందని కవితరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష, అంగన్వాడి టీచర్లు అరుణ, మధవి, ఆశా వర్కర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల అల్లీపూర్‌కు కంప్యూటర్ వితరణ

**సూర్య, రాయికల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ నందు 2004లో రిటైర్ అయిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దివంగత కాసం మురళి జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు కాసం శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో కంప్యూటర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పారడైజ్ అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహంగా ఉండడానికి, డిజిటల్ ఇండియాలో భాగంగా వారు విద్య నేర్చుకోవడానికి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడంలో సహాయకారిగా కంప్యూటర్, ప్రింటర్ అందించడం జరిగిందని,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచిగా చదివి ఉన్నత స్థానంలోకి రావాలని,భవిష్యత్తు రోజులలో ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించేటట్టుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోర విజయ లక్ష్మి వెంకటేష్, పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ సెక్రెటరీ చంద్రమోహన్, కమలాకర్, కంప్యూటర్ దాత కాసం శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్,రవికుమార్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

**- అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి**

**- ప్రైవేట్ స్కూల్లు వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు**

**సూర్య కొడిమ్యాల**



మంగళవారం రోజున కొడిమ్యాల మండలం లో పూడూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్ వైజర్ ఎన్ సుధారాణి మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్‌లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్‌కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు. తదనంతరం భోజన మెనూ లో భాగంగా ఎగ్ బిర్యానీపౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సురేఖ, వసంత, స్నేహలత, పుష్పలత, పద్మ, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముందస్తు చర్యల గురించి కలెక్టర్‌కు వినతి పత్రం

**- బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్**

**సూర్య కొడిమ్యాల**



మంగళవారం కొడిమ్యాల మండలంలో వర్షాకాలం ప్రారంభం అయినందున గ్రామాలలో పారిశుధ్యం బ్లీచింగ్ వెయ్యడం ప్రారంభించి జ్వరాలు జలుబులు రాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు హెల్త్ సూపెర వైజర్స్ గ్రామాలలో పర్యటించి తగిన చర్యలు తీసుకొనేందుకు చర్యలు ప్రారంభించాలని కోరుచున్నాను బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది గ్రామాలలో త్రాగునీటి బావిలో బ్లీచింగ్ సైడ్ డ్రైనేజీలు క్లీన్ చెయ్యడం నీటికుంటీలు చెత్త చెదారం రోడ్ల పైన ఉండకుండా చూడాలని ముందస్తు అధికారులు పర్యటించి తగిన ఏర్పాట్లు చేయాలనీ కోరుచున్నాను.కొందరు గ్రామపంచాయతీ సిబ్బంది,ఏఎన్ఎంలు పై అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టరాజ్యంగా సెలవులు పెట్టి కూచున్న చోటున విధులు నిర్వహిస్తున్నట్టు వ్యవహారిస్తున్నారు, పట్టిపట్టనట్టు వ్యవహారిస్తున్నారు. వర్షాకాలం దృష్ట్యా హెల్త్, పంచాయతీ అధికారులు గ్రామంలోనే ఉండి చర్యలు తీసుకోని ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరుచు నేడు జిల్లా వైద్యాధికారికి జిల్లా పంచాయతీ అధికారికి కూడా వినతి పత్రం ఇచ్చినట్టు బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ వినతి పత్రంలో కోరారు.

## ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలి

**- జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి**



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, 7వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్, అబ్దుల్ ఖయ్యూం, శంకర్, మహేందర్, రాజగోపాల్, అలీం, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు భూ భారతి సదస్సులు వినియోగించుకోవాలి

**- తహసీల్దార్ మండలోజు కిరణ్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం మంగళవారం నమిలికొండ గ్రామంలో తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా వారు మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే రెవిన్యూ సదస్సులో ద్వారా పరిష్కారించు కునే అవకాశం ఉంటుందన్నారు భూ భారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ రైతులకు సూచించారు రైతుల నుండి రెవిన్యూ సమస్యలకు సంబంధించిన 153 దరఖాస్తులను స్వీకరించడం జరిగింద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్, గ్రామ పెద్దలు, రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య పెగడపల్లి**



మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ఎన్నిక మంగళవారం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి భార్గవ రామ్, రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షునిగా కంబాల ఐలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన కార్యదర్శిగా క్యాస శంకర్,ఉపాధ్యక్షుడు చాడ రాజేశం, కార్యనిర్వాహక కార్యదర్శులు పాదం కొమురయ్య,కుందేళ్ల మునిందర్, లింగాల లచ్చయ్య, వద్దూరి మధుకర్, సిగిరీ రాజకుమార్,కొత్తూరు నరేష్, అజ్మీరా సమనాయక్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## ఫకీర్ కొండాపూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి అమ్మ మాట-అంగన్వాడీ బాట నిర్వహణలో భాగంగా ఏర్పాటయిన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్ రోదసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయులు వెంకటేశం, ప్రసాద్, నవీన్ కుమార్, రేష్మ, సాయి నిఖిత పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందుకు గర్వపడాలి

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
## - పాఠశాలల్లో విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ అందజేత

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామన్ పల్లి, నగునూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విద్యార్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాలల్లోని అందరు విద్యార్థులు దాదాపు అయిదు వందల మందికి నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి వాతావరణం గాని భోదన గాని వేరే దగ్గర ఉండదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను పొందుతూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. చర్లభుత్కూర్, దుబ్బపల్లి, చామన్ పల్లి, నగునూర్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని స్థానిక నాయకుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలకోసం ప్రధానోపాధ్యాయులు సుడా చైర్మన్‌కు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్లభూత్కూర్ పాఠశాలలో ఈజీయస్ నిధులతో నూతన ప్రహరీ గోడ మరియు గేటు నిర్మాణ పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్, ఎంపిడివో సంజీవ రావు, కంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, పెంచలా లక్ష్మన్ రావు, నరేష్ రెడ్డి, నారాయణ గౌడ్, స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అల్వాల శ్రీకాంత్, అల్వాల ప్రశాంత్, జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, రాజు, తాండ్ర లక్ష్మన్, శేఖర్, రాజేష్ కన్నా, అధ్యాపకులు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టం అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**

విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నారని వారిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లు కేటాయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పాస్ పోర్ట్ పోయినది**

నా యొక్క పాస్ పోర్ట్ నం.X2820581 కలది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామం నుండి గొల్లపల్లి వస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్ట్ పోయినది. దొరికిన వారు ఈ నెంబర్‌కి కాల్ చేసి అప్పగించగలరు.

సట్ట. సాయి కుమార్
S/o చంద్రయ్య, M/o చిలుకవ్వ
H.no. 1-74 గ్రామం: అగ్గిమల్ల
మండలం: గొల్లపల్లి జిల్లా: జగిత్యాల.
పిన్ కోడ్: 505532.తెలంగాణ.
ఫోన్: 6305960559

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నూతన అదనపు కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన అశ్విని తనాజీ వాకడేని, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు ఆమెకు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో అడిషనల్ కలెక్టర్ సుసంపన్నమైన అనుభవం ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధికి దోహదపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. అధికారులంతా, జిల్లాలో స్థానిక పరిపాలన వ్యవస్థలో అభివృద్ధి, పారదర్శకత, ప్రజలకు సులభంగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా పరంగా ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడంలో సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, టీజీవోలు సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్, గడ్డం సుధాకర్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ జిల్లా టీఎన్జీవో నాయకులు ఇరుమల్ల శారదా, విజయలక్ష్మి, లవ కుమార్, కరుణాకర్, నారాయణ, శ్రీనివాస్, ఉమారాణి, శోభ, అశోక్, మధు, రవి, సోమయ్య, అనిత, మంజుల, సుగుణ, ఆషీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు ఆన్ లైన్ శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




బూత్ లెవెల్ ఆఫీసర్ల ఎంపిక, అర్హతలు, నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు భారత ఎన్నికల సంఘం మంగళవారం ఆన్ లైన్ శిక్ష ఇచ్చింది. బి.ఎల్.ఓల ఎంపికలో అనుసరించాల్సిన విధానం, బిఎల్ఓగా పనిచేసే వారికి ఉండాల్సిన అర్హతలు, వారు నిర్వర్తించవలసిన విధులు, ఓటర్లకు ఏ విధంగా సహకరించాలి తదితర అంశాలపై ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. వచ్చే నెల 2న బూత్ లెవెల్ ఆఫీసర్లకు జిల్లాల వారీగా ఈఆర్వోల ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించనున్నారు. కరీంనగర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థినికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు

**సూర్య కరీంనగర్**




సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంతృప్తితోపాటు పలు విషయాలపట్ల పూర్తిగా అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిష్ఠాత్మక గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కళల పరిరక్షణ ముఖ్యంగా ప్రాచీన కాలంనాటి వైభవాన్ని, కట్టడాలను గురించి తెలుసుకోవాలని తద్వారా చరిత్రను తెలుసుకున్న వారవుతారని వారు చెప్పారు. కళలలో పాల్గొనడం ద్వారా ఆనందం కల్గుతుందని, ఒత్తిడి నుండి విముక్తి కలగడంతో పాటు పని పట్ల శ్రద్ధ వహించడంతో విజయం వరిస్తుందని చెప్పారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పాల్గొనేందుకు నిధులు కేటాయించి ఉత్సాహాన్ని నింపాలని కోరారు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధానిలోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించినటువంటి గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ పాఠశాలకు చెందినటువంటి బుక్క దీత్య, 5వ తరగతి, హైద్రాబాద్లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సుమారు 2400 మందికి పైగా కళాకారులతో కలిసి పాల్గొని ప్రతిష్ఠాత్మక గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కైవసం చేసుకోవడం చాలా చారిత్రాత్మక విజయమని, చిన్నారి ఇతరులకు ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అత్యుత్తమ విజయ సాధించిన విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి నిధులతో ఆసుపత్రిలో బోర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కొరత నివారణ కోసం ఎంపి బండి సంజయ్ కుమార్ నిధుల నుండి బోర్ వెల్ పనులకు మంగళవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆసుపత్రిలో నీటి కొరత వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం హుజురాబాద్‌కు చెందిన బిజెపి నాయకులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తన నిధుల నుండి బోర్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు తూర్పాటి రాజు, అంకతి వాసు, గంగిశెట్టి రాజు, శశి, సారయ్య, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా నియామకమైన ప్రఫుల్ దేశాయ్‌ను బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు సుంకిశాల సంపత్ రావు ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్**



దుర్శేడ్ గ్రామానికి చెందిన గాజుల కొండయ్య (65) అనునతడు గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాదపడుతూ సోమవారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లి దుర్శేడ్ గ్రామా శివారులో గల కెనాల్ వద్ద గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయగా చికిత్స పొందుతూ మంగళవారం హాస్పిటల్ నందు మరణించినాడాని దరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చెపట్టడం జరిగింది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధికార ప్రతినిధిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య కరీంనగర్**



నూతనంగా నియామకం అయిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండి కోటని మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడు తూ రాజన్న సిరిసిల్ల జిల్లా NSUI ఉపాధ్యక్ష బాధ్యతనుండి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం అవ్వడం శుభ పరిణామం అని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని పార్టీ కోసం పార్టీ భవిష్యత్ కార్యాచరణ కోసం కృషిచేసి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరో హించాలని భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే యువతకి ఆదర్శంగా నిలవాలని హర్షం వ్యక్తం చేశారు.

# ఈ వర్షకాలంలో ఆర్జీ-3, ఆడ్రియాలలో 2 లక్షల మొక్కలు

## - త్వరలో వన మహోత్సవం - నర్సరీలో 80 రకాల మొక్కలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ వర్షాకాలంలో అర్జీ-3, ఆడ్రియాల డివిజన్ లలో 2 లక్షల మొక్కలు నాటనున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి ఓసీపీ-1,2 లలో 20 హెక్టార్లలో ఓబి డంప్ యార్డులపై 50 వేల మొక్కలు, 70.10 హెక్టార్ల వృధా స్థలాలలో 1.21 లక్షల మొక్కలు, 20 వేల మొక్కలు గ్రామాలలో పంచనున్నారు. సెంటినరీ కాలనీలో ఐదు ఎకరాల నర్సరీలో 7.20 లక్షలు మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. 1995లో ఈ డివిజన్ లలో మొక్కలు నాటడం ప్రారంభించగా, 2003లో నర్సరీ ప్రారంభించారు. ప్రతి ఏటా నర్సరీకి రూ. 85 లక్షలు ఖర్చు చేస్తారు. ఇప్పటివరకు ఈ డివిజన్ లలో 700 హెక్టార్లలో



12 లక్షల మొక్కలు నాటారు. 30 రకాల పండ్లు, పూల మొక్కలైన వెదురు, మర్రి, రావి, జువ్వి, నేరడి, మారేడు, ఉసిరి, వేప, అడవి తంగేడు, మామిడి ,సపోటా, బాదం, తనీ,కరక, బండారి, బూరుగు తదితర మొక్కలు నాటనున్నారు. భారీగా వర్షాలు పడగానే ఈ మొక్కలను వన మహోత్సవం కార్యక్రమంలో నాటడం జరుగుతుందని ఇంచార్జ్ జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారి డా. బోడంపుడి కళ్యాణ్ తెలిపారు.

### పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సింగరేణి:-

**- డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు**



పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సింగరేణి పని చేస్తుంది. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో వన మహోత్సవం సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. 25 లక్షల మొక్కలు నాటడం,15 లక్షల మొక్కలు గ్రామాలలో పంచడం జరుగుతుంది.

### త్వరలో మొక్కలు నాటడానికి ప్రణాళిక:-

**-కొలిపాక నాగేశ్వరరావు జీఎం, ఆడ్రియాల**



ఆర్జీ-3, ఆడ్రియాల డివిజన్ లో త్వరలో మొక్కలు నాటడానికి ప్రణాళిక సిద్ధం చేసాం. 1.80 లక్షల మొక్కలు నాటుతాం, 20వేల మొక్కలు గ్రామాలలో పంచుతాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటుదాం.

### నర్సరీలో 7.20 లక్షల మొక్కలు సిద్ధం:-

**-డా.బోడెంపూడి కళ్యాణ్, ఫారెస్ట్ అధికారి,ఆర్జీ -3**



సెంటినరీ కాలనీలో సింగరేణి నర్సరీలో 7.20 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. 50 రకాల అడవి జాతులు నాటుతాం, 30 రకాల పండ్ల, పూల మొక్కలు పంచుతాం. వర్షాకాలం ప్రారంభించగానే పనులు ప్రారంభిస్తాం.

# పుస్తకాల కొనుగోళ్లతో కిటకిటలాడుతున్న బుక్ స్టాల్స్

**సూర్య, హుజురాబాద్**

2025-26 విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభం కావడంతో కొత్త తరగతిలోకి వెళ్లిన విద్యార్థులు పుస్తకాలు కొనుగోలు కోసం బుక్ స్టాల్స్ కు వెళ్తుండడంతో అవన్ని పిల్లలతో వారి తల్లిదండ్రులతో కిటకిటలాడుతున్నాయి. కొత్తగా పాఠశాలలకు వెళ్లే పిల్లలు, పై తరగతికి వెళ్ళిన పిల్లలు తాము ప్రస్తుతం చదివే తరగతి పుస్తకాలు, నోటు బుక్కులు కొనడానికి పట్టణంలో ఉన్న బుక్స్ స్టాల్స్ వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఒక విద్యార్థికి పుస్తకాలు, నోట్ బుక్కులు కొనాలంటే సుమారు 500 నుండి 5000 వరకు ఖర్చు అవుతున్నాయి. వారి తరగతిని బట్టి, పాఠశాలలను బట్టి పుస్తకాల సంఖ్య పెరుగుతుంది. ఒక్కొక్క పాఠశాల ఒక్కొక్క కంపెనీ పుస్తకాలను వాడుతుండడంతో వాటికి కావలసిన నోటు బుక్కులు పిల్లలు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎక్కువ సంఖ్యలో నోటు బుక్కులు అవసరం ఉండదు, ఆయా ప్రభుత్వ పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు కూడా ఇస్తుండడంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కొనుగోలు చేసే నోట్ బుక్ ల సంఖ్య తక్కువగా ఉంటుంది. బుక్స్ స్టాల్స్ కు పిల్లలను తీసుకొని వస్తే పెన్ను, పెన్సిల్, కంపాక్స్, స్కూల్ బ్యాగ్ తో పాటు వివిధ రకాల నోట్ బుక్కులు కొనుగోలు చేస్తుంటారు. హుజురాబాద్ మండలంలో మొత్తం 59 ప్రభుత్వ పాఠశాలాలు, 12 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య సుమారు 7000 వరకు ఉంటుంది. హుజురాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల మండలాల పిల్లలు సైతం నోట్ బుక్కులు కొనుగోలు చేయడానికి హుజురాబాద్ పట్టణానికి వస్తుంటారు. దీంతో బుక్ స్టాల్స్ అన్ని కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి.





# పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు మంగళవారం నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, గత శనివారం నాడు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు అధికారులతో సమన్వయం చేసి 3478 కేసులను పరిష్కరించినందుకు గాను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించారు. ఏదైనా కోర్టులో పెండింగ్ కేసులను పరిష్కరించుటకు పోలీసు అధికారుల సమన్వయ లోపం ఉన్నట్లయితే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇదే విధంగా సహకరి ంచుకుని కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారిని కోరారు. రానున్న అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో భాగస్వామ్యులు కావాలని, పోలీసు అధికారులకు గల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీ లు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీ లు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా

## - మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోమైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లికి చెందిన మైనారిటీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రవేశపెట్టే పథకాలను రాష్ట్రంలోని మైనార్టీలందరికీ అందేటట్టు చూడాలని,రాబోయే అన్ని సంక్షేమ పథకాలతోపాటు ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యకు ఆర్థిక సాధికారత అవసరమని దానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి డాక్టర్ వివేక్ సానుకూలంగా స్పందించి, మైనార్టీల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్, మీర్జా సాజిద్ బేగ్, మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడె

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు )గా డాక్టర్ అశ్విని తానాజీ వాకడె మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ కలెక్టర్ కు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ను పలువురు జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల ఖాతాల్లో 43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

## -76,974 మంది జిల్లా రైతులకు లబ్ది

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో 43 కోట్లకు పైగా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.
మంగళవారం వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో 43,22,42,859 రూపాయలు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన ఎస్ఐకి సన్మానం

**సూర్య, వీణవంక**



ఇటీవల వీణవంక మండలానికి ఎస్ఐ గా ఆవుల తిరుపతి రాగా టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్ గౌడ్, వేణు, రవీందర్, మాజీ సభ్యులు గొడుగు రాజు రెడ్డి, రాజుల బిక్షపతిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మీ హయాంలో మండల కేంద్రంలో శాంతిభద్రతలు కంట్రోల్ లో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# మార్కెట్ కు అనుగుణంగా సింగరేణి సంస్థ ఎదుగాలి

**-సింగరేణి బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం -బొగ్గు తో పాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలి**

**-ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని సింగరేణి జిఎం కార్యాలయ ంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియా లది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచవ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ప్రైవేటు కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతో పాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ కు ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్లు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డైరెక్టర్ గౌతమ్ పోట్రు (పా), ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి), డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం), భూపాలపల్లి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన కొట్లాడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు

**-కేసిఆర్, కేటీఆర్ ను బద్నాం చేసే కార్యక్రమాలకు స్వస్తి పలకండి**

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ ప్రజల గొంతుకగా మారిన కేటీఆర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, 18 నెలల కాంగ్రెస్ పాలనలో కేటీఆర్ పై 14 కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్న కేటీఆర్ ను హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు జైలుకు పోయినోళ్ళం.. ఇప్పుడు తెలంగాణ ప్రతిష్ఠ పెంచడానికి తీసుకున్న ఒక నిర్ణయం వల్ల మళ్లా జైలుకు పోవడానికి భయపడేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీని, తమ అధినేత కేసిఆర్, కేటీఆర్ ను బద్నాం చేసే కార్య క్రమాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ కు నిజాయితీ, ధైర్యం ఎక్కువగా ఉంటాయని, దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని విధంగా లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ జైలుకు పంపాలని చూడడం సరికాదని అన్నా రు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని, ప్రశ్నిస్తున్న గొంతుకలను నొక్కేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేటిఆర్ కడిగిన ముత్యంలా బయటికి రావాలని ఆంజనేయ స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో 46 దరఖాస్తులు




**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం చందనాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. జల్లారం రెవెన్యూ నుంచి 39 దరఖాస్తులు, ఉప్పర్ల కేసారం రెవెన్యూ నుంచి 7 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ పి.సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐలు పొనగంటి సంపత్, కె.మహేష్, గడ్డం రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియా ను సందర్శించిన కార్పొరేట్ జీఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా లో కొత్తగూడెం జనరల్ మేనేజర్ (ఏంపి , కార్పొరేట్) తుమ్మల పల్లి శ్రీనివాస్ రావు, జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) (కార్పొరేట్) టి.వెంకట రామిరెడ్డి పర్యటించారు. వారు ఏరి యా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో, ఏరియా ముఖ్య అధికారు లతో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఈ ఆర్థిక సంవత్సరం ఏరియా కు కేటాయించిన లక్ష్యాలు తదితర విషయాలను చర్చించారు. మొదటిసారిగా ఏరియాకు వచ్చిన జీఎంలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, అధికారులు వారిని శాలువాతో సన్మానించి పూలమొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏం.రాము డు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పర్సనల్ డీజీఎం, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, ఐఇ డీజీఎం మురళి కృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ, నిమ్ డీజీఎం ఎస్డీఏ ం హుస్సైనీ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి లో పర్యటించిన డైరెక్టర్(పా) గౌతం పోట్రు



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా ను సందర్శించిన డైరెక్టర్ (పా)గౌతమ్ పోట్రు మంగళవారం నాడు మొదటి సారిగా భూపాలపల్లి ఏరియా లో సందర్శించారు. వీరికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పూల మొక్కను ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఏరియా యొక్క స్థితి గతులను జిఎం డైరెక్టర్(పా)కు వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, తదితర విషయాలను డైరెక్టర్ (పా)గౌతమ్ పోట్రు అధికారు లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఎస్.కవి ంద్ర, ఐఈడీ ఎజిఎం ఎస్.జ్యోతి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ మోహా న్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, సీనియర్ పీవో సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలో ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహించి ఎస్టీపిపి జైపూర్ కు బదిలీపై వెళ్తున్న ఏం. నరసింహారావు ని, డిజిఎం (పర్సనల్) గా విధులు నిర్వహించి శ్రీరాంపూర్ ఏరియా కు బదిలీపై వెళ్ళుతున్న ఎస్.అనిల్ కుమార్ ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఇతర ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సాధారణమైన విషయమని, వెళ్లిన చోట కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి సంస్థకు, వ్యక్తిగతంగా మంచి పేరు సంపాదించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పర్సనల్ డీజీఎం, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, ఐఇ డీజీఎం మురళి కృష్ణ, స్టోర్స్ డీజీఎం సుజన్ మెహ్రా, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, షావేల్స్ సెక్షన్ ఇంచార్జ్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ సతీష్, చక్రవర్తి, సిస్టం ప్రోగ్రామర్ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ కళ్యాణిఖని

# స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్, కళ్యాణిఖని యొక్క స్వర్ణోత్సవాలు - 50 సంవత్సరాల సేవా పథం పురస్కరి ంచుకొని మందమర్రి ఏరియా కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యంత వైభవంగా థీమ్ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ హాజరై మాట్లాడారు. సింగరేణి విద్యా సంస్థలను ప్రతిబింబించే, విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రతిఫలించే ఈ థీమ్ సాంగ్ను విడుదల చేశారు. ఈ థీమ్ సాంగ్ ద్వారా సింగరేణి పాఠశాలల విలువలు, విద్యా విధానం, సేవా గమనాన్ని ప్రతిబింబించే సందేశాన్ని విద్యార్థులకు అందించే విధంగా రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, పాఠశాల కరస్పాం డెంట్ ఎస్. శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, తదితర ఎడ్యుకేషన్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పుతో పేదలకు అన్యాయం చేస్తున్న అధికారులు

**-నాణ్యత లోపించిన సిమెంట్ రోడ్డు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో రోడ్డు వెడల్పు పేరుతో పేదలకు అన్యాయం చేస్తున్నారని గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు జాపతి శేఖర్ , మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొంకూరి పోషంలు ఆరోపించారు. గ్రామంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను మంగళవారం పరిశీలించారు. పేదలకు రోడ్డు వెడల్పులో న్యాయం చేయడం, పేదలను బెదిరించడం తగదన్నారు. 40 ఫీట్ల రోడ్డు వెడల్పు పేరుతో ప్రజలను ఇబ్బందులకు ఒక మాజీ ప్రతినిధి చేస్తున్నారని ఆరోపించారు. నాణ్యత లేని రోడ్డు నిర్మాణం పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రేండ్ల కుమారస్వామి, మేడగోని సదానందం, మల్యాల మోహన్, తాడబోయిన శంకర్, బూడిద మంగ, తదితరులు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే

# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పిస్తూ, జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షినియమే కానీ ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల హాలో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చు బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఈ నెల 18న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు, బీసీ సంక్షేమ సంఘం నా యకులు, బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి చెరువును నీళ్లతో నింపడానికి స్థలం పరిశీలన

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి పాడి చెరువును పైపుల ద్వారా నీళ్లతో నింపడానికి ఇరిగేషన్ డిఈ ప్రశాంత్ మంగళ వారం రైతులతో కలిసి పరిశీలించారు.గత రెండు రోజుల క్రితం బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ గౌడ్, రైతులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి పాడి చెరువు కింద ఉన్న వందలాది ఎకరాల ఆయకట్టుకు నీళ్లు నింపడం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాటాడారు.ఆయన ఆదేశాల మేరకు రైతులతో కలిసి సుమారుగా కిలో మీటరు దూరం ఉన్న స్థలంను పరిశీలించి, నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు. ఆనంతరం ఇప్పపల్లి లోని కుంట, భూషణ రావు పేట లోని రాళ్ళవాగు ప్రాజెక్ట్ కుడి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎ ఇ నవీన్ కుమార్, రాజు,గ్రామ రైతులు దమ్మ తిరుపతి రెడ్డి, దమ్మ లింగా రెడ్డి, గుగ్గిల్ల లింగన్న, బర్రె లాలయ్య, బుపెల్లి సాయాబు, బుపెల్లి రాజ గంగారాం,కోట లక్ష్మి నర్సయ్య, జిన్న గంగాధర్ ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య బీర్పూర్**



ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో సారంగాపూర్ వెటర్నరీ డిపార్టుమెంటు వారి సహకారంతో బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామం లో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించ్చారు. ఈ శిబిరములో దాదాపు 200 పశువులకు (ఆవులు, బర్లు, మేకలు, గోర్లు, కోళ్ళు) చికిత్స చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువులకు చూడి (గర్భనిర్ధారణ) పరీక్షలు,కట్టు నిల్వకపోవడం సమస్య లకు,గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స,కట్టుకు రాని పెయ్యలకు పరీక్షలు,వివిధ రకాల వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ జరిగింది. మండల పశువైద్య అధికారి డా.జనగాం సునీల్, పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు, ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత,అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఇతర ఆరోగ్య సమస్యలు కలిగిన పశువులను పరీక్షించి ఉచితముగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు ఏనుగు జోగిరెడ్డి, రామడుగు రవి, గంధం రాజయ్య, రఫీయొద్దీన్, వెటర్నరీ సిబ్బంది, తాళ్ళ ధర్మారం పంచాయతీ కార్యదర్శి ఆదిత్య, నవీన్ రావు, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నారాపాక రమ రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్, మండల యూత్ అధ్యక్షులు ఏనుగు మల్లా రెడ్డి, మాజీ ఎంపిపి మాసర్తి రమేష్, లక్ష్మణ్ రావు, బర్ల లక్ష్మి నారాయణ మార్కెట్ కమిటి ఇంచార్జి కార్యదర్శి జి.వెంకట నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే దోహదపడుతుంది

**సూర్య మెట్‌పల్లి**



ప్రస్తుత కాలంలో విద్యార్థినిలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని తమ నుతాము రక్షించుకునేందుకు కరాటే దోహదపడుతుందని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారులు మేకల చంద్రశేఖర్,బండారి మధులు అన్నారు. మంగళవారం కరాటే దినోత్సవం సందర్భంగా కరాటే జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కరాటే విద్యార్థిని విద్యార్థులు విన్యాసాలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులకు అతిథులు మండల విద్యాధికారులు మెడల్స్, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్‌లు శివాని, రోహిత్, రోషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్య తరగతి ప్రజలకు వరంలాంటిదని పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలో జువ్వాడి భవన్ లో పట్టణ మండలానికి సంబంధించిన 14 లక్షల 4 వేల రూపాయల విలువ గల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చై న వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, నాయకులు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామాలలో అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా అంగన్వాడి సెంటర్ల సమక్షంలో అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాలు నిండిన 15 మంది పిలలందరికీ అక్షరాభ్యాసాలు చేయించి ప్రీస్కూల్లో చేర్చుకోవడం జరిగింది. ఇట్టి ప్రోగ్రామ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణ, గ్రామ సెక్రెటరీ ప్రవీణ, ప్రైమరీ స్కూల్ టీచర్ శృతి, అంగన్వాడీ టీచర్‌లు చిన్నగంగు, త్రివేణి, పద్మ, నీలిమ, ఆశ వర్కర్లు, వివోలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

## విద్యార్థి నాయకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**- ఏబీవీపీ నాయకులు డిమాండ్**

**సూర్య మెట్‌పల్లి**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడు ఆదిత్య పై దాడి చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మారుతితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేదల ప్రజల వైద్య సహాయం సీఎంఆర్ఎఫ్

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**సూర్య పెగడపల్లి**



పేద ప్రజల వైద్య సహాయం నిమిత్తం ఏర్పాటు చేసిందే సీఎం సహాయ నిధియని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 93 మంది లబ్ధిదారులకు 28 లక్షల ఇరువైరెండు వేల ఐదు వందల విలువగల చెక్కులను అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల వైద్య సహాయం నిమిత్తం సీఎం సహాయానిధియని, కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో ఆరోగ్యశ్రీ ని గతంలోఐదు లక్షలు ఉండగా, ప్రస్తుతం పది లక్షలు ఉచిత వైద్యుల ఖర్చులకోసం కేటాయించిందన్నారు. మెరుగైన అదనపు వైద్య సేవల కోసం సహాయనిధి వర్తిస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసున్న ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తుందన్నారు పేదవారికి ఆర్థిక బరోసా కల్పించి ప్రతిఒక్కరికి లబ్ది చేకూరాల్లనేదే ప్రభుత్వ ద్యేయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, చాట్ల భాస్కర్ పూసల తిరుపతి, అమీరీ శెట్టి లక్ష్మీనారాయణ, ఎలగోండ కృష్ణ హరి, ఏఎంసీ డైరెక్టర్లు చెట్ల కిషన్, అడప తిరుపతి, తౌటు గంగాధర్, అనిల్ గౌడ్, దేశెట్టి లక్ష్మి రాజాం,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొండం మధుసుదన్, బొమ్మగోని జితేందర్ గౌడ్ బొడ్డు రమేష్,ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి,గర్వాంద రమేష్ గౌడ్,కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# అపోలో రీచ్ హాస్పిటల్‌లో నూతనంగా గ్యాస్ట్రో, లివర్ ప్రత్యేక చికిత్సల ప్రారంభం

**- ఎండోస్కోపిక్ ఆధునిక సేవలు - జీర్ణ సంబంధిత రోగాలకు సమగ్ర పరిష్కారం**

**సూర్య కరీంనగర్**



నగరంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థ అపోలో రీచ్ హాస్పిటల్‌లో మంగళవారం నూతనంగా గ్యాస్ట్రోఎంటరాలజీ , లివర్ డిసీజ్ విభాగం ఏర్పాటు చేశారు. అత్యాధునిక ఎండోస్కోపిక్ పరికరాలతో, జీర్ణ, ప్రేగు, లివర్ సంబంధిత రోగాలకు సమగ్ర చికిత్సలను అందించనున్నట్లు హాస్పిటల్ ఏవో డాక్టర్ నాగ సతీష్ కుమార్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజి డాక్టర్ .పరమేశ్వర్ తెలిపారుఈ విభాగం ద్వారా గ్యాస్, పుల్ల త్రేన్పులు, కడుపుబ్బారం, కడుపు నొప్పి, మంట, ఛాతిలో ఇరుపు వంటి సాధారణ సమస్యల నుంచి కడుపు అల్సర్లు, క్యాన్సర్, లివర్ సిర్రోసిస్, పిత్తాశయ రాళ్లు, ప్రేగు గడ్డలు, పాంక్రియాటైటిస్ వంటి క్లిష్ట సమస్యల వరకు చికిత్స అందించనున్నారని పేర్కొన్నారు

**అత్యాధునిక ఎండోస్కోపిక్ సేవలు:**

ఈకేంద్రంలోఎండోస్కోపి,కొలనోస్కోపి,బ్రాంకోస్కోపి,సిగ్మాయిడోస్కోపి,ఇఆర్సీపీ,ఎండోస్కోపిక్ ఫారిన్ బాడీ రిమూవల్,పాలిపెక్టమి,వారిషియల్ బ్యాండింగ్,స్ట్రిక్చర్ డైలటేషన్, స్టెంటింగ్ వంటి అత్యున్నత సేవలు అందుబాటులోకి వచ్చాయిని పేర్కొన్నారు.పొరపాటున మింగిన నాణెములు, బ్యాటరీస్, ఎముకలు, చేప ముక్కలు వంటి వస్తువులను శస్త్రచికిత్స లేకుండా ఎండోస్కోపి సాయంతో తొలగించే సదుపాయం కల్పించారు. అలాగే ప్రేగులో గడ్డలను కోత లేకుండా తొలగించే అత్యాధునిక సాంకేతికతతో వైద్యం అందించనున్నాట్లు చేప్పారు.మలబద్ధకం, అతివిరేచనాలు, పైల్స్, ఫిస్టులా,అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్గర్భధారణ సమయంలో కలిగే లివర్,గ్యాస్ట్రిక్ సమస్యలురక్తపు వాంతులు, విరేచనాలు,హెపటైటిస్ A, B, C, D, E,మద్యపానంతో కలిగే లివర్ సమస్యలు, ఫ్యాటీ లివర్ సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు.అపోలో రీచ్ హాస్పిటల్ లో 24 గంటల ఐసీయూ సేవలు, ఇన్‌పేషెంట్ రూమ్స్, ఫుల్ ఫ్లెడ్జ్ ల్యాబ్, ఫార్మసీ వంటి సౌకర్యాలు ఉన్నాయి అని తెలిపారు. నిపుణులైన గ్యాస్ట్రో లివర్ సర్జన్స్ ఆధ్వర్యంలో సేవలు అందుబాటులో ఉండనున్నాయని పేర్కొన్నారు.జీర్ణ సంబంధిత సమస్యలు చిన్నవిగా అనిపించినా అవి తీవ్రమవుతాయి. ఇప్పుడున్న ఆధునిక వైద్య సదుపాయాలతో వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం వల్ల ఆరోగ్యపూరిత జీవితం సాధ్యం అని తెలిపారు.కరీంనగర్ వాసులు ఇకపై హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అత్యుత్తమ గ్యాస్ట్రో లివర్ చికిత్సలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అపోలో రిచ్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండున్నరేళ్ళు దాటితే పిల్లల అంగన్ వాడి బడికి పంపాలి

**కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



రెండున్నరేళ్ళ నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్ వాడి స్కూల్ కు పంపించాలని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు.అమ్మ మాట - అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని బాలాజీ రోడ్ అంగన్ వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. ఈ సందర్బంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడిలో అందించే ఆటపాటలతో కూడిన విద్య ప్రాముఖ్యత, వారి పోషక స్థితిని అంచనా వేయడం, రోజు వారిగా టైమ్ పూకారం, విద్యాబోధన చేస్తున్నామని పేర్కొన్నారు. మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అభివృద్ధి, బ్లాక్స్ ఫజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య భోధన అందిస్తున్నామని అన్నారు.అంగన్ వాడిలో చేరిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని సూపర్ వైజర్ అలవాల భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ ఇమ్రాన, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ మహాసభకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



నేడు జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభకు హాజరు కావాలని తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లకు యూనియన్ నాయకులు ఆహ్వాన పత్రికను అందించారు. మంగళవారం చైర్ పర్సన్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు జగిత్యాల పట్టణం దేవి శ్రీ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న మహాసభకు హాజరు కావాలని కోరినారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్, ద్యావర సంజీవ రాజు, మేనేని రవీందర్రావు, ఆముద లింగారెడ్డి, రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్, గంగాధర్, ముత్తినేని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడుకి మాతృవియోగం

**- పరమార్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి తల్లి గడ్డం భాగ్యమ్మ (60)అనారోగ్యంతో మంగళవారం రోజున మృతిచెందగా విషయం తెలవగానే చొప్పదండి తాజా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ లక్ష్మారెడ్డిని ఓదార్చి, మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు కాగిత రాజు తీకొండ చంద్రశేఖర్, బైరి వెంకటి,, పర్లపెల్లి ప్రభుదాస్, కిరణ్, దుబ్బాక వరుణ్, హరేందర్, రమేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.లి

## ఐలాపూర్‌లో అమ్మ మాట అంగన్వాడి బాట

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు కలిసి నిర్వహించారు. ఇందులో భాగంగా వారి గృహాలకు వెళ్లి బడిఈడు పిల్లలను గుర్తించి, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి మూడు ఆరు సంవత్సరాల బాలబాలికలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అంగన్వాడి ఉపాధ్యాయులు విన్నవించారు. బడిబాట కార్యక్రమంలో సమావేశం నిర్వహించి ఉచిత సూటు బూట్లు, వివిధ తర్వాత పుస్తకాలు, కలాలు, సమయపట్టిక ముఖ్య పాఠ్యాంశాలు ఉచిత విద్యాలయ ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు. బాల బాలికలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, సూపర్వైజర్ హమీదా కి బేగం, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్..**

**సూర్య మల్యాల**



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.. మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా పలు రికార్డులను పరిశీలించారు.. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వెద సిబ్బంది మెరుగైన సేవలు అందించడంతోపాటు రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.. గ్రామంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు మందులు అందజేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమీయోద్దిన్, డా.ఆకుల శ్రీనివాస్ , డిపిఓ రవీందర్ సహాయం మలేరియా అధికారి అయిల సత్యనారాయణ, హెచ్ ఇ భూమేశ్వర్, హెచ్ ఈ ఓ లు రమేష్, శ్రీదర్,సూపర్వైజర్లు శ్రీనివాస్, మురళీ, శ్యామ్, సీనియర్ సహాయకులు సాదిక్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం

**సూర్య మల్యాల**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం క్రింద రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలోని బ్లాక్ సోనియా గాంధీ గుడి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షిరాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆది రెడ్డి యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి వెల్మ లక్ష్మారెడ్డి కంచర్ల లక్ష్మణా చారి నేరెళ్ల సతీష్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్ గుర్రం వెంకన్న గౌడ్ బివి రమణ తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి వాడలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణాన్ని పారిశుద్ధ్యంలో మెరుగైనదిగా చేసే క్రమంలో మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 3వ వార్డు కుమ్మరివాడలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా కుమ్మరివాడలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేశారు. వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకుపోయిన సిల్టును, మట్టిని మున్సిపల్ కార్మికులు తొలగించారు. రోడ్ల పై వాహనాలకు అడ్డుగా వేసిన మొరం, ఇసుక కుప్పలను జెసిబిలతో తొలగించారు. మిషన్ భగీరథ నీటిని క్లోరినేషన్ పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, వైద్య సిబ్బంది, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రాయింగ్‌లో పాల్గొన్న విద్యార్థులకు మెమొంటోలు

**సూర్య కరీంనగర్**



వేసవి సెలవుల్లో డ్రాయింగ్‌లో పాల్గొన్న రేవెల్లి పాఠశాల విద్యార్థులు సాకేత్, శ్రీష, వైశాలి,రిత్విక్,వర్షిని,సనేహా లకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మెమొంటోలను అందజేశారు.వాట్సాప్ గ్రూప్ ద్వారా మే1 నుండి 30 రోజుల పాటు రోజుకు ఒక్క చిత్రాన్ని పంపిస్తూ విద్యార్థులను డ్రాయింగ్ గీసేలా ప్రోత్సహించారు. హెచ్ఎం సిరిపురం ఆనందం మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయాన్ని, సెలవులను సృజనాత్మక ఆలోచనల పెంపుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో అంతర్గత నైపుణ్యాల పెంపుకు కృషి చేసిన ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ను హెచ్ఎం,ఉపాధ్యాయులు సుమలత, సత్యవతి,రాజిరెడ్డి అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి కార్పొరేషన్ పరిధిలోని మాజీ కౌన్సిలర్ ఎస్ కే బాబా, నజియా ,కోఆప్షన్ కట్ల సుధాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ సహకారం తో నా ద్వారా దరఖాస్తు చేయ బడిన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చే మంజూరు చేయబడ్డ ముఖ్యమంత్రి సహాయనిధి 1.20. 000( లక్ష ఇరవై వేల )చెక్కులు ముగ్గురికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు కొత్తపెల్లిలో లబ్ధిదారులకు అందించడం జరిగింది అని పేర్కొన్నారు. సహకరించిన కమలాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ పాలనతోనే గ్రామాల్లో అభివృద్ధి

**- బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్**

**సూర్య తిమ్మాపూర్**




బీజేపీ పరిపాలన తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి,మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో 11 ఏళ్ల పరిపాలనలో భాగంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో నేదునూర్ గ్రామంలో మంగళవారం సంకల్ప సభ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా హాజరైన కరుణాకర్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామ పంచాయతీలల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలతో ప్రజలకు ఎటువంటి లాభం జరగటం లేదని ఆరోపించారు.ఇండ్ల మంజూరులో, రేషన్ కార్డు మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని అన్నారు. ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికి గత ప్రభుత్వం తో పాటుగా ఇప్పటి ప్రభుత్వం సహకారం అందివ్వడం లేదని ఆరోపించారు.గ్రామం లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేణికుంట నుండి వచ్చునూర్ మీదుగా ఆర్టిసి బస్ నడిపించి నాలుగైదు గ్రామాల ప్రజలకు బస్ సౌకర్యం కలిగించాలని స్థానిక బీజేపీ నాయకులు కోరెపు లక్ష్మణ్, కరివేద లక్ష్మరెడ్డి,వర్ణ దేవేందర్ రెడ్డిల అభ్యర్ధన మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు విన్నవించాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారిని కోరారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, జిల్లా,మండల పదాధికారులు, వివిధ గ్రామాల బూత్ కార్యకర్తలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా పాలన కొనసాగిస్తాం

**- అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు - అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పారదర్శకంగా పరిపాలన కొనసాగి స్తామని, అర్హులైన లబ్దిదారులకు ఖచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళ వారం కాల్వశ్రీరాంపూర్ మండలం లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మిర్జంపేట్, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింత



కుంట విజయ రమణారావు మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని సూచించారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద ఎకరానికి 6000 చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థ లకు సిద్ధంగా ఉండాలని స్థానిక సంస్థలలో క్లీన్ స్వీప్ చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, ఎంపీ డీవో పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజుల వేన సదయ్య, నాయకులు ఎండి మునీర్, తులా మనోహర్ రావు, ఈద సత్యనారాయణ రెడ్డి, బంగా రు రమేష్, సబ్బని రాజమల్లు, పోన్నమనేని దేవేందర్ రావు, బాలే సమ్మయ్య, దాసరి స్వామి, రావి సదానందం, ఎండి సజ్జు, అతికం శంకరయ్య గౌడ్, మాదాసి సతీష్, అరెల్లి రమేష్, సోన్నాయి ఔంకం శివరామకృష్ణ, ఎన గంటి రవి, ద్యాగేటి రామచంద్రం, చీర ఓదెలు, రానవేన రామస్వామి, కొండిల్ల ప్రశాంత్, రవీం దర్, రమేష్, కుమార్, రాజు, శ్రీనివాస్, కార్య కర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ ఆత్మహత్య

**సూర్య తంగళ్లపల్లి**



తనకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేశారని మాజీ ఎంపీ టీసీ ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన తంగళ్ళపల్లి మండలంలో మంగళవా రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..తంగళ్ళపల్లి మండలం అంకు సాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కరిక వేణి కుంటయ్య (48) 2019 లో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. 2019 నుండి 2024 వరకు లక్ష్మీపూర్, అంకుసాపూర్ గ్రామాల ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యక్తితో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండే వాడని స్థానికులు తెలిపారు. ఈ తరుణంలో పలు భూముల క్రయ విక్రయాల్లో తనను ఆ వ్యక్తి మోసగించి తనకు రావలసిన డబ్బులు ఇవ్వ కుండా మోసం చేస్తున్నాడని, తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కుంటయ్య గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లి వెంట తెచ్చుకున్న పురుగుల మందు సోమవారం అర్ధరాత్రి సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి,కిష్టారెడ్డి అనే వ్యక్తి తనను మోసగించి తనకు రావలసిన డబ్బులు ఇవ్వడం లేదని, నా చావుకు కారణం కృష్ణారెడ్డి అని లెటర్ రాసి ఊరు కు సంబంధించిన సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేశాడని గ్రామస్తులు తెలిపారు. గ్రూప్ లో పోస్ట్ చేసిన విషయం చాలా సమయం వరకు ఎవరికీ తెలియకపోవడంతో మంగళవారం తెల్లవా రుజామున కొందరు వాట్సాప్ గ్రూప్ చూసేసరికి మాజీ ఎంపీటీసీ కుంట య్య తను ఆత్మహత్య యత్నం చేసుకున్న విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఫోన్ లొకేషన్ ద్వారా ఎక్కడ ఉన్నారో తెలుసు కొని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి కాస్త విషమంగా ఉండడంతో ఎల్లారెడ్డి పెట్ట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**- పరిశీలించిన మండల కాంగ్రెస్ నేతలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాచర్ల గుండారం గ్రామంలో ఇందిర మ్మ ఇండ్ల నిర్మా ణాలు శరవేగంగా కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు మండల కాంగ్రెస్ నేతలు ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద గుండా రం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ కింద 184 ఇండ్లు మంజూ రు కావడం జరిగిందన్నారు. వీటిలో 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ లెవెల్ నుండి స్లాబ్ వరకు నిర్మాణాలు అవుతున్నాయని పేర్కొ న్నారు. ఇప్పటికే 22 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బేస్మెంట్ లేవల్ లో లక్ష రూపాయల చొప్పున డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం జరిగిందన్నారు.వారం రోజుల క్రితం హౌసింగ్ పీడీ ఏఈ చైతన్యతో కలిసి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో లబ్ధిదారు లను ముఖాముఖి మాట్లాడించడం జరిగిందన్నారు. ఇండ్లు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ వి ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్ మండే శ్రీనివాస్, నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, రాథోడ్, జజ్జరి దేవేందర్ పాల్గొన్నారు.

## రాధాకృష్ణకు ఉత్తమ వైద్య పురస్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**




హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమం లో డా.సురసుర రాధాకృష్ణ పల్మనాలజిస్ట్ సుమన్ టీవీ ఉత్తమ వైద్య పుర స్కారాన్ని అందుకున్నారు. దేశంలోనే తొలిసారిగా ఒకే వేదికపై,ఒకే రోజు 500 మంది డాక్టర్లకు వారి స్పెషాలిటీలలో ముఖ్యంగా పల్మనాలజీ విభా గంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ఈ అవార్డు కేవలం పట్టణ ప్రాంతాల్లోని వైద్య సేవలకు కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యుల నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఎంపిక చేయడం గుర్తించింది. ఈ అవా ర్డును సీపీఐ జాతీయ కార్యదర్శి సి.నారాయ ణ చేతుల మీదుగా డా.సురసుర రాధాకృష్ణ స్వీకరించారు. ఈ సందర్భంగా డా.సురసుర రాధాకృష్ణను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించడం పట్ల వారి అభిమానులు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డుకు డాక్టర్‌ను ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు,సుమన్ టీవీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్లమ్మ ఆదాయం ఎనబై వేలు

**సూర్య మెట్‌పల్లి**




మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయానికి మంగళవారం వివిధ రూపా లలో వచ్చిన ఆదాయం ఎనబై మూడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. భక్తుల దర్శన అనంతరం హుండీ తో పాటు వివిధ రూపాలలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. వివిధ సేవా టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయం డెబ్బై రెండు వేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు కాగా హుండీ ఆదాయం పది వేల ఎనిమిది వందల తొంబై ఏడు రూపాయలు, మిశ్రమ వెండి 15 గ్రాములు వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటీ షన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్, మేత బావాయి, మేత జమునలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నూతన ఈవోకు ఘన సన్మానం

**సూర్య, వేములవాడ:3**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాధా బాయిని మంగళవారం ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ కలిసి కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. అర్చక ఉద్యోగుల బృందం ఈఓకి వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, మినిస్టీరియల్ సిబ్బంది నూతన ఈఓకి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ క్యాడర్లకు చెందిన ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భూ భారతితో రైతుల సమస్యలు తీరుతాయి

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



భూ భారతితో రైతుల సమస్యలు తీరుతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఈ నెల 3న ప్రారంభమైన భూ భారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం ముగిశాయి.రాచర్ల గుండారం గ్రామంలో నాయబ్ తహసిల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న భూభారతి సదస్సును దొమ్మాటి నరసయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇప్పటికే పలు రకాల సమస్యలను అధికారుల దృష్టికి ఫిర్యాదుల రూపంలో తీసుకురావడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలు ఈ భూభారతిలో పరిష్కారం దొరికినట్లు అధికారులు చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్,డైరెక్టర్లు సుడిగా రాజేందర్, మెండే శ్రీనివాస్, నాయకులు రాజు నాయక్, జజ్జరి దేవేందర్,శ్రీనివాస్,రాథోడ్ పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు వహించాలి

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- వేములవాడ రహదారి విస్తరణ పనుల పరిశీలన**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగు తున్నాయి. ఈ పనుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న జిల్లా పోలీసు యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు. ఈ మేరకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి. గితే స్వయంగా అక్కడకు చేరుకుని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అధికా రులతో కలిసి రంగంలోకి దిగిన ఎస్పీ, విధుల్లో నిమగ్నమైన పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# బదిలీపై వెళ్తున్న సెర్ప్ ఎపిడికి ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా లో సెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు చరణ్ దాస్ నిర్మల్ జిల్లా కి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయం లో జిల్లా డి ఆర్ డి ఓ రఘువరణ్ ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి. రఘువరణ్ మాట్లాడుతూ జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలు, మహిళా శక్తి కార్యక్రమాలు,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సెర్ప్ సిబ్బందినీ సమన్వయం చేసుకుంటూ జిల్లా ని ప్రగతి పదంలో తీసుకెళ్లడంలో చరణ్ దాస్ ది ముఖ్యమైన పాత్ర అని కొనియాడారు. నూతనంగా బదిలీపై జిల్లా కు వచ్చిన ఎపిడి సునీతా మాట్లాడుతూ జిల్లా లో పీడీ మార్గానిర్దేశత్వంలో సెర్ప్ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేస్తానని అనడం జరిగింది. బదిలీపై వెళ్తున్న ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు జగిత్యాల జిల్లా లో ఉన్న కాలం లో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,పిడి సహకారం, సెర్ప్ సిబ్బంది సహకారం తో తన వంతుగా విధులు నిర్భహించడం జరిగిందని, ఇట్టి విధి నిర్భహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా చరణ్ దాస్ కి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సునీతా కు సిబ్బంది స్వాగతం పలకడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో డిపిఎంల యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, భారతి, మల్లేశం, మాణిక్ రెడ్డి,వనజ, జిల్లా ఎపియం ల యూనియన్ అధ్యక్షులు కోల. చక్రవర్తి, కార్యదర్శి పి.నరహరి, కోశాధికారి వై. రమాదేవి, సీ. సీ ల యూనియన్ కార్యదర్శి రత్నకర్, కోశాధికారి రవీందర్, యం. ఎస్. సీ. సి. ల జిల్లా అధ్యక్షురాలు మరియా, నాయకులు వి. గంగాధర్,ఏ. శంకర్,సమత, రమేష్,సత్యం ఇంకా పలువురు యూనియన్ నాయకులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# లోతట్టు ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలోలోతట్టు ప్రాంతాలు మరియు గుంతలను సి,డీ వ్యర్థాలతో నింపడం జరుగుతుంది.నూరు రోజుల ప్రణాళికలో భాగంగా ఈ రోజు పలువార్డులలో రోడ్డు భద్రతను,నీరు నిల్వకుండా నిరోధించడం, వీధులు, రోడ్లు, ప్రజా ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలు, గుంతలను గుర్తించి భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరుగుతున్నది,దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా మీ ఇంటి చుట్టుపక్కల లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు వ్యక్త పదార్థాలను, నిలువ నీటిని వారి గృహాలలో నిలువ చేయకూడదని, నిలువ చేసినచో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ముందు జాగ్రత్తగా వ్యాధుల నివారణకు పలు మార్గాలనూ ఎంచుకున్నామని కమిషనర్ తెలిపారు. చి వచ్చే తడి పొడి హానికర చెత్తలను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి మరియు ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు తొందరగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## రెవిన్యూ సదస్సులతోనే భూ సమస్యలకు పరిష్కారం

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమా ర్ పేర్కొన్నారు.మంగళవారం ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు (గ్రామ సభ) కు అనూహ్య స్పందన లభించిందని.ఆవిష్కృతంగా ఉన్న సమస్యలపై రైతులు లిఖిత పూర్వకంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో వివిధ సమస్యలపై మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని తాహ సిల్దార్ తెలిపారు. ప్రతి సమస్యను ఆన్లైన్ చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్,జూనియర్ సహాయకులు సాయి ,మహేష్ ,సుమలత రికార్డు అసిస్టెంట్ అనసూర్య, కంప్యూటర్ ఆపరేటర్ కరుణాకర్, శ్రీధర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈ సెల్ నెంబర్ మార్పు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి రత్నాపూర్ ఎన్ పిడిసిఎల్ విద్యుత్ ఏఈ సెల్ నెంబర్ మార్పు జరిగింది. విద్యుత్ శాఖ తరపున రామగిరి రత్నాపూర్ ఏఈ కి 8712484365 నూతన నెంబర్ ను ఎన్ పిడిసిఎల్ అధికారులు కేటాయించారు. ఇక నుంచి రామగిరి మండలం లో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నెంబర్ కు ఫోన్ చేయాలనీ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్‌కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



నేడు జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభకు హాజరు కావాలని తాజా మాజీ జెడ్ చైర్పర్సన్ దావా వసంత సురేష్ లకు యూనియన్ నాయకులు ఆహ్వాన పత్రికను అందించారు. మంగళవారం చైర్ పర్సన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు జగిత్యాల పట్టణం దేవి శ్రీ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న మహాసభకు హాజరు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్, ద్యావర సంజీవ రాజు, మేనేని రవీందర్రావు, ఆముద లింగారెడ్డి, రేణిగుంట శ్రీనివాస్, ఎం శ్రీనివాసరావు,రాగం రమేష్, గంగాధర్, ముత్తినేని శ్రీనివాస్ ఉన్నారు.

# ఘనంగా వేణుగోపాల్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో రామగుండం పట్టణంలోని తబిత బాలల సంరక్షణ సంస్థ లో చిన్నపిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గోదావరిఖని పట్టణంలోని అమ్మపరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంతోమంది నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతేకాకుండా మరికొన్ని ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి అన్నదానం, పండ్ల పంపిణీ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. అలాగే కిడ్నీ సంబంధిత డయాలసిస్ ఉన్న నిరుపేద రోగులకు ఆర్థిక సాయం అందజేశారు. అంతే కాకుండా నిస్సయులకు అపన్న హస్తం అందించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ రామగుండం మండల అధ్యక్షులు అర్కుటీ రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామాల కుమారస్వామి, అరుముళ్ళ సదానందం, జావీద్ ఖాన్, సల్మాన్, రియాజ్, నాయబ్, అస్లాం, ఖలీమ్ గౌస్, జలీల్, నరేష్, సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2లో అన్ని శాఖలలో యోగా సాధన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్‌లో మంగళవారం అన్ని గనులపై, అన్ని శాఖలలో ఉద్యోగులందరు యోగా సాధన చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తెలియచేసారు. జీఎం బండి వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# వృద్ధుల వైద్యసేవలకు మంత్రికి వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి దామోదర రాజ నర్సింహకు వినతిపత్రం అందించామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ,ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వయోధికులకి ప్రత్యేక చికిత్స వార్డులు ఏర్పాటు చేసి ఉచిత వైద్యసేవలు అందించాలని,ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్,సర్జరీ,నేత్ర,చెవి, ముక్కు,దంత, గొంతు,మానసిక,నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా ఉచిత వైద్య చికిత్సలు అందించాలని మంత్రిని కోరామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,రాష్ట్ర ,జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## - కాంగ్రెస్ నాయకుడు సంది మల్లారెడ్డి

**సూర్య పెగడపల్లి**



యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పెగడపల్లి మండల రైతు సంఘం నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి పేర్కొన్నారు. మండలం ఐతుపల్లి గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఐతుపల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగింపు వేడుకల్లో పాల్గొని విజేత జట్టుకు నగదు బహుమతిని సంధి మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులకు తన వంతుగా ప్రోత్సాహాన్ని తప్పకుండా అందిస్తానని, ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు అధిక ప్రాముఖ్యత ఉందని, యువకులు ప్రతిభావంతులు అధికంగా క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం, మానసిక రుగ్మతలు పోయి ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు బొమ్మగోని జితేందర్, పలుమారు అంజయ్య, పలుమారు విజయ్య యాదవ్, జిట్టవేని గంగయ్య, మల్లయ్య, జలందర్, రాజేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతు భరోసా నిధులు విడుదల

## - జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వానా కాలానికి సంబంధించిన రైతు భరోసా నిధులు సోమవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఖాతాల్లోకి విడుదల చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 2,48,550 మంది రైతులకు గాను 1,79,820 మంది రైతులకు రూ 120,67,49,510 నిధులు బ్యాంకుల్లో జమ చేయడం జరిగిందన్నారు. కావున రైతులు బ్యాంకులకు వెళ్లి ఖాతాల్లో డబ్బులను సరిచూసుకొని ఏఈఓ లకు వివరాలు తెలియజేయాలన్నారు.

# నూతన తహసిల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



ఇటీవలే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కృష్ణ చైతన్యను బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్. కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య. మాజీ ఎంపిటిసి గోపాల్, రాజనర్సయ్య ,ముత్తయ్య శాలువాతో సత్కరించారు.

# స్థానిక సమరానికి బిఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలె

## - గత పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



బిఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలోబీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్బంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలకు , నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు, మహిళానాయకురాళు ,, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సూర్య, వీణవంక**

బుధవారం వీణవంక మండలం కోర్కెల్ మానేరు వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్ 02 యుబి 5042 నెంబరు గల ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని నెధురి రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆవుల తిరుపతిని మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు అందేనా...?

**సూర్య, వీణవంక**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా చేసుకోవడానికి టోకెన్లు ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటి వరకు అందివ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని ఎదురుచూస్తున్న అధికారులు మాత్రం లబ్ధిదారులకు ఇసుక ట్రాక్టర్ టోకెన్లు అందివ్వడం లేదని ఆయన అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు టోకెన్లు అందించాలని ఆయన కోరారు.

## జప్తి జానకంపల్లిలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని జప్తిజానకం పల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.గ్రామంలోని ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ,గండి మైసమ్మ, లింగిషిపల్లి నల్లపోచమ్మ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ఆడపడుచులందరూ బోనాలను అందంగా అలంకరించుకుని డప్పు వైద్యాల మధ్య బోనాలు ముత్యాల పోచమ్మకు సమర్పించారు.ఈ సందర్భంగా వర్షాకాలం సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పండి పాడి పంట పిల్ల పాపలు సుఖసంతోషాలతో దీవించాలని అమ్మవార్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు,లక్మగౌడ్,గ్రామ పెద్దలు,మహిళలు,పోలీస్ సిబ్బంది శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలి

### - ఎంపీఓ మలహరి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో శు క్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపిఓ మలహరి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామాన్ని సందర్శించి శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం 41 గ్రామపంచాయతీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ఎప్పటి కప్పుడు చేపట్టాలని తెలిపారు.ఇంటి పరిసరాల చుట్టు శు భ్రంగా ఉంచుకుంట కుండీలు, టైర్లలో నిలువ నీరు ఉంచుకోకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం పంచాయతీ రికార్డులు పరిశీలించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బాలమణి గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని పలు రికార్డులను పరిశీలించారు.పీహెచ్‌సీలో రోగులతో వైద్య సేవలపై ఆరా తీశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాల రికార్డులను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో వైద్య సేవలపై సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రవి శంకర్,సుధాకర్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో వి-9 ఓబీ కాంట్రాక్టర్ మట్టిని పోయడం నిలిపివేయాలి

### - లేనిపక్షంలో ఆందోళనలు

### - తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం చందనాపూర్ చెరువులో వి-9 ఓబీ కాంట్రాక్టర్ మట్టిని పోయడం నిలిపివేయాలని జల్లారం మాజీ ఎంపిటిసి ఏలువాక ఓదెలు మంగళవారం తహసీల్దార్ పి.సుమన్ కి వినతి పత్రం అందచేశారు. చెరువులో వి-9 కంపెనీ ద్వారా ఓ.బి. మట్టిని సింగరేణి సంస్థ తరలించి, దానిని ఊరు చెరువు పరిధిలో పోయించడం వలన దాని యొక్క నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, వ్యవసాయానికి, పశువులకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని తెలిపారు. చెరువు చుట్టూ మట్టి పోయడం ద్వారా చెరువుకు రావాల్సిన నీటి దారులు మూసివేయబడి, దానిలో నీరు లేకుండా పోతున్నదని తెలిపారు. కావున ఓబి మట్టిని నిలుపుదల చేసి, ఆ చెరువుకు రావాల్సిన నీటి దారులను పునరుద్ధరించి, ఆ చెరువు యొక్క పరిధిని కొలతలతో నిర్ధారించి, ఆ చెరువు నీటి నిల్వ సామర్థ్యమును పెంచే విధంగా సింగరేణి అధికారులకు తగు ఆదేశాలను అందించాలని తెలిపారు. వ్యవసాయానికి, పశువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగు చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని బావయ్య, తోడేటి శ్రీనివాస్, చింతల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అర్చనను సత్కరించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన మాజి ఎంపీటీసీ పోశాల సదానందం-శైలజ దంపతుల కూతురు అర్చన 10వ తరగతి ఫలితాలలో 542మార్కులు సాధించి వెదవ్యాస స్కూల్ టాపర్ గా నిలిచింది. మంగళవారం గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన అర్చనను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాతో అర్చనను సత్కరించారు. పై చదువుల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్‌లో శిక్షణ పొందుటకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్‌లో 2025-26 సంవ త్సరంలో 3 సంవత్సరాలు శిక్షణ పొందుటకు గాను షెడ్యూల్డ్ కులాల లా పట్టభద్రులను ఎంపిక చేయుటకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అర్హత గల లా పట్టభద్రుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు ఈ నెల 10 నుండి జులై 31 వరకు ఆన్ లైన్‌లో సమర్పిం చాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ఆగష్టు 10న ఉంటుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ.3000 స్టైఫండ్, పుస్త కాలు, ఫర్నిచర్ కొరకు రూ.50,000 మంజూరు చేస్తామన్నారు. ఇతర వివరాలకు ఉమ్మడి కరీంనగర్‌లోని ఆయా జిల్లాల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.